రాగం :

తాళం :

రచన : డా॥ ఆచార్య తిరుమల

సంగీతం :

గానం :

# 60. శివ శంభో శంకరా !

ప॥ శివ శంభో ! శంకరా !

పరమేశ ! మహేశ ! ఈశ !

పాహి పాహి అభయంకరా !

మంగళ గౌరీ మనోహరా !

పావన జీవన గంగాధరా !

గజ చర్మాంబర ధారీ !

ముని మానస సంచరీ ॥శివ॥

చ॥1 అటు దేవతలు - ఇటు రాక్షసులు

క్షీరసాగరం మధించగా

పుట్టిన భీకర విషజ్వాలనే

త్రాగిన వాడా ! తాండవలోలా !

ఆదిశక్తికై నీ సతికై

తపమున నీవుండగా

పూలబాణాలు నీ ఎద నాటిన -

పుష్పశరుని - ఆ మరుని

నొసటి కంట ప్రభవించిన జ్వాలల

రూపుమాపిన - రుద్ర ! మహాత్మా ! ॥శివ॥

చ॥2 తలపై వెన్నెల కురిపించావా !

హృదయ కమలాలు విరియునులే !

ప్రణవ శంఖం పూరించావా -

పాప తిమిరాలు చెదురునులే

జ్ఞాన దీపాలు వెలుగునులే ॥శివ॥